నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

సోమవారం 01, జనవరి 2024 పేజీలు - 8


## ఘనంగా గుత్తా అమిత్ జన్మదిన వేడుకలు



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నల్గొండ పట్టణములోని వారి నివాసంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నల్గొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కనగల్ జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ నాగరారత్నం, స్వామి, హరికృష్ణ, వెంకటేశ్వర రావు, హన్ను, గుండె రవి, గుండాల మల్లేష్ గౌడ్, వివిధ హోదాల్లో వున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. జడ్పీ చైర్మన్ రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించినారు.

## అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

### ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్





కోదాడ (మోతె), మేజర్ న్యూస్ : అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. మోతె మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దశలవారీగా గ్రామాలను అభివృద్ధి చేస్తాం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : దశలవారిగా గ్రామాలను అభివృద్ధి చేస్తాం అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సమెల్ అన్నారు. ఆదివారం శాలిగౌరారం నుండి గురుజాల గ్రామం వరకు ఐదు కోట్ల వ్యయంతో నిర్మించనున్న అర్ అండ్ బీ రోడ్డుకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ మండలాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. శాలిగౌరారం నుండి గురజాల వరకు రోడ్డు నిర్మాణ పనులకు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. పార్టీలకతీతంగా సంక్షేమ సథకాలను కాంగ్రేస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రజా పాలనలో ప్రజలు ధరఖాస్తులు చేసుకోవాలని కొరారు. అనంతరం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలపై కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అవగాహన కల్పించాలని అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలను కాంగ్రేస్ ప్రభుత్వం అందిస్తుందని ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర రణీల యాదగిరి, స్థానిక సర్పంచ్ బట్ట హరిత, ఎంపిటీసీలు జోగు సైదమ్మ, నక్క శంకరమ్మ, నోముల జనార్ధన్, సర్పంచ్‌లు ఇంతియాజ్, అల్లి సైదులు, బండారు మల్లయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, డీసీసీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మండల కాంగ్రేస్ అధ్యక్షులు సమరం రెడ్డి, కాంగ్రేస్ ముఖ్య నాయకులు కొమురయ్య, నరేష్, గొదుల నరేందర్ రెడ్డి, చాడ సురే ష్ రెడ్డి, మారం వేణుగోపాల్ రెడ్డి, వేముల గోపి నాద్, మంగదుడ్ల శ్రీనివాస్, వడ్లకోండ పరమేశ్, జహంగీర్, బోడ్డు నాగేష్, దేవక కోండ జయరాజ్, మాచర్ల శ్రీనివాస్ లోడంగి మహేష్, కంట్లకుంట రమేష్, వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుంది

- ప్రతి పౌరుడికి ప్రభుత్వ స్కీములు అందుతాయి
- అపోహలు అనుమానాలు అక్కరలేదు
- గంజాయి, గుట్కా, డ్రగ్స్, గుడుంబా నివారించాలి
- శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మీ పనిలో రియాలిటీ కనిపించాలని ప్రతి పేదవాడికి ప్రభుత్వం అందించే పథకాలు ఇవ్వాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దూదిపాల రేఖ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పాల్గొని ప్రజలకు అందుతున్న పథకాల గురించి సేవలు గురించి, అధికారుల పనితీరుపై రివ్యూ చేశారు. ప్రతి డిపార్ట్మెంట్ నుండి అధికారులు తమ చిట్టా రికార్డుల దుమ్ము దులిపి వారు చేసిన సేవలను, ఉన్న సమస్యలను సమావేశంలో వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు ఉన్న సమస్యలను సర్వసభ్య సమావేశంలో అధికారుల ముందు ప్రజా ప్రతినిధుల ముందు వాడీ వేడిగా చర్చించారు. చివరగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఏమి జరిగిందో దానిని పక్కకు పెడితే ఇక ముందు అధికారులు చేసే పనిలో రియాలిటీ ఉండాలని, పేదవాడికి అందవలసిన ప్రతి పథకాన్ని అందేలా చూడాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే 6 గ్యారంటీ ల పథకాన్ని ప్రతి హరుడు కి అందేలా పనిచేయాలని సూచించారు. ఎవరైనా బ్లాక్మెయిలింగ్ పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులు కూడా నేరుగా నాకు చెప్పాలని పార్టీలకు అతీతంగా పథకాలను అందించాలని ఎవరైనా అధికారులు పేదవారిని ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిట్టుకోవదంటూ సూచనలు చేశారు. ప్రభుత్వం డ్రగ్స్ కంట్రోల్ చేయ డానికి కఠిన చర్యలు తీసుకోవాలని కఠిననిర్ణయంతో ఉందని అటువంటి వారికి ఎవరు మద్దతు పలుకుతుందని ప్రజా ప్రతినిధులకు అధికారులకు సూచించారు. డ్రగ్స్, గంజాయి, గుడుంబా ను ఎవరు ప్రోత్సహించిన, సహకరించిన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ సంఘం ఆధ్వర్యంలో ఎంపీపీ ఆధ్వర్యంలో, జడ్పిటిసి ఆధ్వర్యంలో దేవరకొండకు నూతనంగా శాసన సభ్యులుగా ఎన్నిక కాబడిన నేనావత్ బాలునాయక్ ను ఘనంగా శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమ సమావేశంలో ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, తహసిల్దార్ దివ్య రెడ్డి, సీఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్సై వీరబాబు పాల్గొనగ, సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎర్నేని బాబు నివాసంలో క్యాలెండర్ ఆవిష్కరణ

### నూతన సంవత్సర వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే పద్మావతి



వివరాలు 2లో

సూర్య
01-01-2024 సోమవారం

# తెలంగాణ సాధించిన ఉద్యమకారుల సంఘం ఏర్పాటు



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారులను గౌరవిస్తూ 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారులు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన 14 సంవత్సరాల ఉద్యమంలో కీలక భూమిక పోషించి, పనిచేసి, ఎన్నో కేసులు, జైలు జీవితాలు గడిపిన, నిర్బంధాలు ఎదుర్కొన్న నల్లగొండ జిల్లా ఉద్యమకారుల సమావేశం "బొల్గూరి కిరణ్ కుమార్ అధ్యక్షతన" నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యమ ఆకాంక్షలపై సుధీర్ఘంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి తమ విలువైన జీవితాలను ఫణంగా పెట్టిన, రాష్ట్రం సాధించిన నిజమైన ఉద్యమకారులను గుర్తిస్తూ, గౌరవిస్తూ వారికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము అన్నారు . హర్షం వ్యక్తం చేశారు. వాటితోపాటు 1969 తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్నటువంటి అన్ని రకాల బెనిఫిట్స్ ను మలిదశ తెలంగాణ ఉద్యమకారుల కూడా ఇచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని విధాల ఉద్యమకాలను గౌరవించాలని కోరారు. అనంతరం నల్లగొండ జిల్లా తెలంగాణ ఉద్యమకారులంతా కలిసి "తెలంగాణ సాధించిన ఉద్యమకారుల సంఘం" ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సంఘానికి "కన్వీనర్‌గా పెరిక కరన్ జయరాజ్"ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు బొల్గూరి కిరణ్ కుమార్, మాతంగి అమర్, ఎండి కాసిం, అల్లే పరమేష్, పెరిక వెంకటేశ్వర్లు, పర్వతం వేణు, కట్ట శ్రీను, రాంబాబులతో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఘనంగా తీగల గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తీగల గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు యువజన సంఘాల నాయకులు ఆయా గ్రామాల కార్యకర్తలు శాలువాలతో సన్మానించి కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండపల్లి సాగర్, కోటిరెడ్డి, వీరమల్ల వెంకన్న,సుమన్, బండపల్లి మహేష్,సంపత్, గణేష్,కేశవాచారి, మురళి ఉప్పుల సతీష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, నెల్లుట్ల మహేష్, కొరివి గంగయ్య, కొంగల నరేష్,మండల ఎన్ఎస్ యుఐ కోఆర్డినేటర్ మరికంటి అశోక్, బోల్లిఎద్దు నరేష్, మద్ది శ్రావణ్, కొరివి గణేష్, కారింగుల మధు పాల్గొన్నారు.

# జాలే నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నవీన వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి

## జ్ఞాపిక అందజేత




చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ యువ నాయకులు జాలే. నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ హస్తినాపురం నవీన్ హాస్పిటల్ వైస్ చైర్మన్ యువ కృష్ణరెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నర్సింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా నవీన హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మార్కెటింగ్ సిబ్బంది, నవీన్ కుమార్, నేనావత్ రాజేందర్ తదితరులు ఉన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ఆరు గ్యారెంటీల హామీలతో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మాధవరాయినిగూడెం కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోదాల సైదులు అన్నారు. ఆదివారం వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి 60 కుటుంబాలు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల హామీలతో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారని, పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ ప్రజా ప్రభుత్వంలో ప్రజలే పాలకులుగా ఉంటారని, మంత్రి ఉత్తమ్ ఆధ్వర్యంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు. కార్యక్రమంలో నందిగామ శ్రీనివాస్, మోదాల వెంకన్న, సైదులు, గడ్డం అంజయ్య, ఆవుల వీరేష్, మురళి, రాజారావు, సావిత్రి, వెంకటమ్మ, నందిగామ పాపయ్య, మేకల పెద్ద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఉత్తమ్



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించినందుకు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నీటి పారుదల శాఖ–పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు, నా హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు అందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, 2024 నూతన సంవత్సరంలో మీ అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నిండాలని, నూతన ఉత్సాహంతో సరికొత్త ప్రణాళికలతో మీరు మరింత ముందుకు వెళ్లి విజయం సాధించాలని, హుజూర్‌నగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని అన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

## కళాశాల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి

## ఎన్ఆర్ఎస్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు








కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎన్ఆర్ఎస్ కళాశాల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. ఎన్ఆర్ఎస్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ కీలకమన్నారు. ఇంటర్ విద్యలో ప్రతిభ కనబ రిచి ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. తమ కళాశాలలో కార్పోరేట్ స్థాయి విద్య నందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. డైరెక్టర్ మనో హర్ రెడ్డి, కరస్పాండెంట్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన అధికారులు

## – ఇది పేదల ప్రభుత్వం

## – అధికారులు రియాలిటీగా పని చేయండి

## – ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : నూతనంగా ఎన్నికైన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో శాసనస భ్యులు నేనావత్ బాలు నాయక్‌కు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, జడ్పీటీసీ పసునూరి సరస్వ తమ్మ, ఎంపీడీవో బాలరాజు రెడ్డి సైతం శాసనసభ్యులు బాలు నాయక్‌ను ఘనంగా సన్మానించారు. పలువురు సర్పంచులు సైతం ఎమ్మెల్యే బాలునాయక్‌ను శాలువాల తో సన్మానించారు. సర్పంచుల పదవీకాలం సైతం త్వరలో ముగియనుండడంతో వారికి ఇదే చివరి మండల సర్వసభ్య సమావేశం అయినందున సర్పంచులను సైతం ఎంపీడీవో కార్యాలయం ఆధ్వర్యంలో అధికారులు ప్రజాప్రతినిధులను సన్మా నించారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని అధికారులు సరైన విధంగా అర్హులైన పేద ప్రజలకు ఆరోగ్యానికి పథకాలు అందేలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమ సమావేశంలో ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, జడ్ పి టి సి పసునూరి సరస్వతమ్మ, తహసిల్దార్ దివ్య రెడ్డి, సీఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్సై వీరబాబు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారాని కృషి

## మండల సర్వ సభ్య సమావేశాలకు హాజరు కాని అధికారుల పై చర్యలు

## ప్రజా ప్రతినిధులు సమస్యలు దృష్టికి తేవాలి

## ఎమ్మెల్యే పద్మావతి





మునగాల, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారాని కృషి చేయాలని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు.ఆదివారం మునగాల మండల సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అథిధిగా హాజరై మాట్లాడారు.సమావేశాలకు హాజరు కాని అధికారు లపై చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజా ప్రథినిధులు తమ సమస్యలు తన దృష్టి కి తేవాలన్నారు.అనంతరం షాధీ ముబారక్,కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసారు.ఈకార్యక్రమం లో జడ్పీటీసీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్,వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య,ఎంపిటీసీ లు రజిత,కల్పన ,ఎంపిడిఓ, తహసిల్దార్, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## యాట తేజ ముదిరాజ్ వృద్ధులకు చీరలు, నిత్యవసర సరుకులు పంపిణీ

మునుగోడు, మేజర్‌న్యూస్ : గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అనాథ వృద్ధాశ్రమములో గుత్తా అమిత్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో యాట తేజ ముదిరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసినారు. వృద్ధులకు చీరలు మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో గుత్తా యువసేన నాయకులు మునగాల ప్రేమ్ కుమార్, చెరుపల్లి మధు, బొల్లోజు ప్రశాంత్, కర్నాటి రాజు, ఉప్పల అభిలాష్, ఉప్పల కార్తీక్, నాగరాజు, సింగం మణి, ప్రసాద్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ చీఫ్ విప్‌ను కలిసిన గిరిజన నాయకులు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ జాటోతు రాంచంద్రు నాయక్‌ను కోదాడ గిరిజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కౌన్సిలర్ ధారావత్ కైలా స్వామి నాయక్, బాణోతు నందలాల్, బర్మావత్ రాజీవ్ గాంధీ, బాణోతు రత్తిరాం నాయక్, బర్మావత్ నరేందర్ నాయక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల ప్రజలకు ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరున శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వివరించారు.

# ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధికి కృషి చేస్తా



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా నివాసంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజల పక్షాన నిలబడి నాగార్జునసాగర్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ఎలాంటి సమస్యలను ఉన్నపరిష్కరిస్తానని తెలిపారు. హాజరైన రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు. గత ప్రభుత్వం హయాములో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలిలినేను రెండున్నర సంవత్సరాల కాలంలో హాలియా, సాగర్ మున్సిపాలిటీలలో 250 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చాను నియోజకవర్గ అభివృద్ధికి మరో 350 కోట్లు అవసరం కానున్నాయిలిఎన్నికల్లో ఓట్ల కోసం పోటీపడిన విధంగానే నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పోటీపడాలి లిబీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఎమ్మెల్యే అనుచరులు ఆయనకు తెలియకుండా కక్ష సాధింపులకు, బెదిరింపులకు పాల్పడుతున్నారు.. ఇది సరికాదు సరిదిద్దాల్సిన బాధ్యత ఎమ్మెల్యేదేలిరైతుబంధు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి కోసం ఆయా వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలి. ప్రస్తుత ప్రభుత్వం యాదవులకు గొర్రెల యూనిట్లను మంజూరు చేయాలి లేదా డిడీలు కట్టిన వారికి తిరిగి చెల్లించాలిలిఅన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ .జడ్పీ వైస్ చైర్మన్ పెద్దలు హాలియా మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు. పెద్దవూర నిడమనూరు తిరుమలగిరి సాగర్ మండల పార్టీ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు

## దాతలకు సన్మానం



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం లో జరిగే పూజా కార్యక్రమాలకు సహకరించిన దాతలను ఆకుతోట లక్ష్మీనారాయణ (గీత డైరీ యజమాని), వేణుమాధవ్‌లను పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పూరె జనార్ధన్, కమిటీ సభ్యులు మిరియాల శ్రీనివాస్, దొడ్డి మధు, దుండిగల్ అశోక్, మాధవి తదితరులు ఉన్నారు.

# శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని వేంచేసి ఉన్న శ్రీ భూదేవి లక్ష్మీదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు జరుగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున భక్తులు, పోలీస్ స్టేషన్ నుండి రైల్వేస్టేషన్ రోడ్‌లోని విధుల్లో గోదాదేవి పల్లకి సేవతో నగర సంకీర్తన నిర్వహించారు. శ్రీ భూదేవి లక్ష్మీదేవి సమేత చెన్నకేశవస్వామి వారికి అర్చకులు గోపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆయన పాశురాన్ని పఠించి ఈపాశురంలోని తాత్పర్యాన్ని అర్చకులు గోపి భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్, బడుగు రాఘు, కణాతల శశిధర్ రెడ్డి,కోట విజయ వేంకన్న, పెండం రవి, రవ్వ పాండు, అక్కనపల్లి ప్రవీణ్ కుమార్, ఇంద్రారెడ్డి, బసారాజు అశోక్, కచం వేంకటేశ్వం,గంజీ నరేష్,నంగూనురి విజయ్ కుమార్, వల్లోజు బాలరాజు, నర్సింహా చారి పాల్గొన్నారు.

# కొలనుపాక బ్రిడ్జిని పరిశీలించిన ప్రభుత్వం

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఉన్నటువంటి బ్రిడ్జిని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పరిశీలించారు.వర్షం కాలం వస్తే ప్రమాద స్థితిలోకి మారె ఈ బ్రిడ్జి పనులను ప్రారంభించేందుకు, ముందస్తుగా అధికారులతో కలిసి ఈ బ్రిడ్జిని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణం కొరకు రివ్యూ సమావేశాన్ని అధికారులతో నిర్వహించారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి గారి చొరవ తో బ్రిడ్జి నిర్మాణం కోసం 14కోట్ల50లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.వీరితోపాటు ప్రజా ప్రతినిధులు,పలువురు జిల్లా అధికారులు సీఈ మోహన్ నాయక్, ఎస్ ఈ రాజేశ్వర్ రెడ్డి,ఈఈ శంకరయ్య,ఏఈ భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ బ్రిడ్జి పరిశీలనలో పాల్గొన్నారు.

# ప్రవాస భారతీయుల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప నేత చంద్రమౌళీశ్వరరావు



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః అమెరికాలో ప్రవాస భారతీయుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన గొప్ప నేత దివంగత ఎన్నారై నల్లమల చంద్రమౌళీశ్వరరావు అని టిడిపి నేత చావా సహదేవరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున రావు, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నేత గొట్టె వెంట్రామయ్య కొనయాడారు. ఆదివారం పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో ప్రముఖ ఎన్నారై దివంగత నేత నల్లమల చంద్రమౌళీశ్వరరావు ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలు పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొని నివాళులర్పించారు. పేదల సంక్షేమం కోసం కృషి చేసిన గొప్ప నేత అని కొనియాడారు. అమెరికాలో ప్రవాస భారతీయులకు ఉద్యోత ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఎన్నో పేద కుటుంబాలకు అండగా నిలిచాడని ఎంతో మంది భారతీయ యువకులకు అమెరికాలో సాఫ్ట్వేర్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి చేయూతను అందించారని, తెలంగాణలోను యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో నల్లమల సుబ్బారావు, రౌతు వెంకటేశ్వరావు, నర్సింగు వెంకటేశ్వర్లు,శాఖమూరి రవికుమార్, సతీష్, ఐజేయు జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, డాక్టర్ శివప్రసాద్, త్రిపురమళ్ళ అంజయ్య, షేక్ జాని, షేక్ సైదా, ఓరుసు వెంకటేశ్వర్లు, కట్టా గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ః యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప కొండపైన అయ్యప్ప సన్నిధాన సభ్యులు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దొంకెన రాజు గౌడ్ సహకారంతో శ్రీ అయ్యప్ప మహా పడిపూజను పెండెం శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామిని భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా అయ్యప్ప కొండపైకి తీసుకువచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పూజ, అమ్మవారి పూజ, శ్రీ అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నిర్వహించి పడిపూజను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప నామస్మరణంతో తుర్కపల్లి అయ్యప్ప కొండ ప్రాంతమంతా మారుమోగింది అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తిప్పారం నాగేష్, తిప్పారం బ్రహ్మం, దొమ్మాట నామాల అక్షిత్, బోయిని కుమార్, జూపల్లి గణేష్, కట్కూరి రాజు గౌడ్, కట్కూరి మణికంఠ, కూరెళ్ళ సందీప్ చారి, కూరెళ్ళ శ్రీనివాస్, వంగాల ఉదయ్, కార్తీక్, కసిర బోయిన బాలకృష్ణ, వినోద్, అన్నోజు సిద్దయ్య చారి, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

## సునీత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన రేవెల్లి సునీత గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు హైస్కూల్‌లో 2005-06 బ్యాచ్‌కు చెందిన మునుగోడు పూర్వ విద్యార్థులు ఆదివారం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని రేవెల్లి సునీతకు ఆదివారం అందజేసినారు. సునీత కుటుంబం అత్యంత పేదరికంలో ఉన్నందున ప్రభుత్వం వారిని ఆదుకోవాలని పూర్వ విద్యార్థుల తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆర్థిక సహాయానికి సహకరించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దుబ్బ పురుషోత్తం, యాసరాని శంకర్, పందుల సురేష్, దండు పరశురాం, పందుల సుధాకర్, రేవెల్లి భగవంతు, మిర్యాల రమేష్ నేత, బూరుగు రవీందర్ తదితరులు ఉన్నారు.















